తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం · సూర్యాపేట · యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 24 ఆగష్టు 2025 | పేజీలు : 8




# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

## గుడిపాటి సైదులు.. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్




**తుంగతుర్తి, ఆగస్టు 23,(జనం సాక్షి):** క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించడంతోపాటు దేహదారుఢ్యానికి దోహదపడతాయని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను తాసిల్దార్ ఎంపీడీవోల తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలో రాష్ట్ర, జాతీయ క్రీడా పోటీలను నిర్వహిం చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నాడని తెలిపారు. క్షేత్రస్థాయిలో క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా స్కూల్ గేమ్స్ నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు .అలాగే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడల వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులు భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ కృషి పట్టుదల తో దేన్నైనా సాధించవచ్చు అని అన్నారు చదువుతోపాటు విద్యార్థులు క్రీడలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ క్రీడల ప్రోత్సాహానికి, విద్యార్థులకు ఉపయోగపడేలా రూ.10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం అండర్ 17 బాలికల విభాగంలో మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ వెలుగుపల్లి. ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ తుంగతుర్తి అండర్ 17 బాలుర విభాగంలో టీజీఆర్ఎస్ తుంగతుర్తి ద్వితీయ విభాగంలో విభాగంలో మైనారిటీ స్కూల్ తుంగతుర్తి అండర్ 14 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ వెలుగుపల్లి ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ తుంగతుర్తి గెలుచుకున్నారు ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు షీల్డ్ అందజేశారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, ఎంఈఓ బోయిని లింగయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామంలోని గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్.నరేష్, ఎం ఎన్ వో వెంకట్ రెడ్డి, క్రీడల నియోజకవర్గ కన్వీనర్ యాకయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఉషా రాణి, తుంగతుర్తి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయులు షరీఫ్. ఎలిజబెత్. అబ్బయ్య. షీల అవిలేను. కల్పన తోపాటు మండలం లోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాల వద్ద & నిమజ్జనం రోజు

# డీజేలకు అనుమతి లేదు

## డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తాం

## సలహాలు,సూచనలు పాటించి పోలీసులకు సహకరించాలి

## పి.వెంకట్ రెడ్డి, దేవరకొండ సీఐ




**దేవరకొండ, ఆగస్టు 23 (జనంసాక్షి)** గణేష్ మండపాల వద్ద, వినాయకుల నిమజ్జనానికి డీజేలకు పర్మిషన్ లేదని దేవరకొండ సిఐ పి. వెంకట్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఉన్న డీజే షాపు యజమానులతో స్థానిక పోలీస్ స్టేషన్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం డిజిలకు ఎలాంటి పర్మిషన్ లేదని, వినాయక నిమజ్జనం కార్యక్రమంలో డిజేలు పెట్టవద్దని తెలిపారు. చాలామంది వృద్ధులు వయస్సు పైబడిన వారు డీజే శబ్దాలతో గుండెనొప్పి వచ్చే అవకాశం ఉన్నందున మరియు శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందున డీజేలు ఉపయోగించవద్దన్నారు. దాని స్థానంలో సాధారణ శబ్దం వచ్చే రెండు బాక్సులను ఉపయోగించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి షాపు యజమానులు సహకరించాలని తెలిపారు. ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.



# సైబర్ నేరాల దర్యాప్తులో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

## జిల్లా ఎస్పీ నరసింహ

## పోలీస్ సైబర్ వారియర్స్‌కు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల నందు పోలీస్ సైబర్ వారియర్స్ గా పని చేస్తున్న పోలీసు సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ మోసాల నియంత్రణ, సైబర్ మోసం కేసుల్లో నగదు స్వాధీనం,బాధితులకు అందజేత అంశాలపై జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ అధ్వర్యంలో ఒక రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ హాజరై సూచనలు అందించారు.

### జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం

# పారదర్శకంగా అవయిలు చేయాలి

## ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కలెక్టర్



**దేవరకొండ, ఆగస్టు 23 (జనంసాక్షి):** జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం(ఎన్ ఎఫ్ బ్ ఎస్)నకు అర్హులైన లబ్ధిదారులకు వెంటనే సహాయం అందించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డీవో ఎస్ రమణ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్, డివిజన్లోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీఎంలు తదితర అధికారులు పాల్గొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో కుటుంబ ప్రయోజన పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు మరణిస్తే వారి కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందని వారు వెల్లడించారు.

# రామన్నపేటలో ఎక్స్ ప్రెస్ రైళ్ళ ను నిలపాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీ చామలకు వినతి



**రామన్నపేట, ఆగస్టు 23 (జనంసాక్షి):** రామన్నపేట రైల్వే స్టేషన్లో గతంలో మాదిరిగా ప్రధాన రైళ్లు అయిన నారాయణాద్రి, పల్నాడు, డెల్టా, ఫలక్నుమా ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపి పరిసర మండల ప్రాంత ప్రయాణికుల సమస్య తీర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటకు విచ్చేసిన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట రైల్వే స్టేషన్లో ఇక్కడి ప్రాంత ప్రజలు అదేవిధంగా చౌటుప్పల్, వలి గొండ, ఆత్మకూర్, మోత్కూర్ పరిసర మండలాల ప్రజలు కేంద్రంగా చిరు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు చేనేత కార్మికులు నిత్యం రైళ్లలో ప్రయాణిస్తూ ఉండే వారిని కరోనా సమయంలో ఎక్స్ప్రెస్ రైళ్లను నిలిపివేయడంతో వాటిని పునరుద్ధరించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి చొరవ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరని లోటు

**మునగాల, ఆగస్టు 23 (జనంసాక్షి):** సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరనిలోటని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనం సిపిఐ కార్యాలయంలో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిల్లంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ, చిన్నతనంలో ఉద్యమం బాట పట్టి విద్యార్థి నాయకుడిగా యువజన సంఘం నాయకుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా సురవరం సుధాకర్ రెడ్డి పేద ప్రజల కోసం పనిచేశారని అన్నారు. సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్ట సభలలో పోరాడారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న రామయ్య, రాఘవరెడ్డి, శ్రీను, తండు శ్రీను, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల యుగంధర్ రెడ్డి, కాసర్ల వెంకట్, కెఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి

**కనగల్లు, ఆగస్టు 23 (జనంసాక్షి)** నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యుడు సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందడం పట్ల పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రములో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూకార్మికుల, కర్షకుల హక్కుల కోసంపార్లమెంట్లో తన గళానిప్పి కార్మికుల పక్షపాతిగా నిలిదని పేర్కొన్నారు. ఆయన నల్లగొండ పార్లమెంటు సభ్యుడుగా కొనసాగుతున్న సమయంలో శ్రీశైల సొరంగ మార్గం త్వరగా పూర్తి చేయించుటలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి డిండి నుంచి నల్లగొండ కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేశాడని ఆయనకు నల్లగొండ ప్రజలతో ఎంతో సన్నితం ఉండేదని గుర్తు చేశారు. పార్టీ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు ఉండి కూడా ఒక సామాన్య వ్యక్తిగా విలువలతో కూడిన రాజకీయాలను నడిపా రని తెలియజేశారు. తను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప అభ్యుదయవాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట సత్యనారాయణ, దోటి పాండు రయ్య, తోర కొప్పుల నాగయ్య జోగు సురేందర్, చిలకరాజు రాము లు, జే సూరయ్య, వెంకటేశం, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష

**రామన్నపేట, ఆగస్టు 23 (జనంసాక్షి):** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. శిరీష అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్జి ఎస్.శిరీష హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మస్జిద్, ప్యానల్ లాయర్ బి.డేవిడ్, అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్, ఎస్సై డి. నాగరాజు లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, ఉపాధ్యాయులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**మునగాల, ఆగస్టు 23(జనంసాక్షి):** మునగాల మండలం రేపాల నుండి మాధవరం, రేపాల నుండి కలకోవ డొంక మార్గాలకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి రేపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, అతి త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి, రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారని తెలియజేశారు. అలాగే రేపాల గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినట్లు కృష్ణయ్య తెలియజేశారు.



## యువత స్వయంకృషితో ఎదగాలి

**కోదాడ, ఆగస్టు 23: (జనం సాక్షి):** యువతీ, యువకులు ,స్వయంకృషితో తమ కాళ్ళపై తాము నిలబడి నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలని టిపిసిసి ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన సిహెచ్ ఉపేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అనంతగిరి రోడ్డు వివి రెడ్డి కాలేజీ ఎదురుగా మన కోదాడ సెలబ్రేషన్ నూతన థియేటర్



ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు జీవన ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం థియేటర్లో ప్రదర్శించిన కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కాంగ్రెస్ యువజన నాయకులు డేగ శ్రీధర్ , చల్లా కొండల్ రెడ్డి,ఎస్ కె ముస్తఫా , ధావన్,విశ్రాంత ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు, బంకా స్రవంతి, సిహెచ్ జానకి, తిరపయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పహారా నడుమ యూరియా పంపిణి

**కనగల్, ఆగస్టు 23 (జనంసాక్షి)** రబీ సీజన్ మొదలై నెలలు గడుస్తున్న కావలసినంత యూరియా రైతులకు అందుబాటులోకి ఉండకపోవడంతో పత్తి, వరి ఇతర పంటపొలాల్లో యూరియా చల్లే సమయానికి యూరియా కొరత రావడంతో అన్నదాతలు యూరియా కోసం పడరాన్ని కష్టాలు పడవలసి వస్తుంది. ప్రైవేట్ దుకాణాలని ఆశ్రయించిన రైతులకు యూరియా కోసం వెళ్లి అడిగితే ఒక బస్తాకు ఏదో ఒకటి లింక్ పెట్టి అమ్ముతున్నారు. అయినా అక్కడ కూడా యూరియా లేకపోవడంతో ఎప్పుడు వస్తదోనని రైతులు ఎదురు చూడక తప్పడం లేదు. అతి కష్టం మీదశనివారం కనగల్ పిఏసిఎస్ సొసైటీకి 220 బస్తాల యూరియా దిగుమతి కావడం తో



రైతులు ఒక్కసారిగా సొసైటీ వద్దకు చేరుకొని ఒకరి మీద ఒకరు పడి తోపులాట జరగడంతో కార్యాలయం అధికారులు పోలీసులకు సమాచారం అందించారు ఎస్సై కే రాజీవ్ రెడ్డి సిబ్బందితో సొసైటీ వద్దకు చేరుకొని రైతులను సముదాయించి క్యూ పద్ధతిలో నిల్చుండబెట్టి ఒక్కొక్క రైతుకు పాసు పుస్తకం ఆధారంతో రెండు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని క్రమక్రమంగా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని అందరి రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చివరికి రైతులు పోలీసుల పహారా నడుమ యూరియా బస్తాలను అందుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.

# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి కేంద్ర ప్రభుత్వం



- సంక్షేమ పథకాలను పేదలకే వర్తింపజేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**కామేపల్లి,ఆగస్టు 23 జనంసాక్షి:**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కామేపల్లిమండల మహాసభ పింజరమడుగుల గ్రామలో కిన్నెర రామచంద్రయ్య యు ఉమా అధ్యక్షతన జరిగింది సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న కూలీలకు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధికి నిధులు తగ్గించడం వల్ల ఇతర పనులకు కారు చౌకగా కూలీలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆయన విమర్శించారు.గ్రామాలలో ఆదాయాలు లేక వైద్యంకు, కుటుంబ అవసరాలకు, కుటుంబ పోషణకు,ఆర్థిక వనరులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం కూలి చట్టం అమలు కోసం వ్యవసాయ కార్మికుల భద్రత రక్షణ,కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని,ఆ చట్టం అమలుకి వచ్చి గ్రామపంచాయతీలను వేదికలుగా నిర్ణయించాలని కూలీలందరినీ పంచాయతీ పరిధిలో కేరళ తరహాలో నమోదు చేసి పనులన్నింటికీ రేట్లు నిర్ణయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీకి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి ఉపాధికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని,సంవత్సరంలో ప్రతి సభ్యుడికి 200 రోజులు పని కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. కూలీల రక్షణకు.భద్రతకు, కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికే వ్యవసాయ కూలీలకు,ఉపాధి కూలీలకు పౌష్టిక ఆహారపదార్థాలు, కుటుంబ అవసరాలకు అందుబాటులో లేక పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేద కుటుంబాల పోషణ,రక్షణ, కోసం ప్రతి కూలి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.వీటి సాధన కోసం ఐక్యంగా పోరాటం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి రావడానికి ముందు స్విస్ బ్యాంకు లో ఉన్న 75 లక్షల కోట్ల నల్లధనాన్ని తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని వాగ్దానం చేశాడు. భారతదేశంలో కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగం పెరిగినందున నన్ను గెలిపిస్తే



సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగాన్ని లేకుండా చేస్తానని ప్రజలకు వాగ్దానం చేసి నేడు ప్రజలను, నిరుద్యోగులను,మోసం చేసిన ఘనత అతనికి దక్కిందని వారు ఆరోపించారు.జీఎస్టీ పేరుతో ప్రతి నెల రెండు లక్షల కోట్లు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అమ్మకానికి పెట్టాడు,రైతు వ్యతిరేక, మహిళా వ్యతిరేక కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక,చట్టాలను అమలు చేయాలనే ప్రయత్నంలో ఉన్నాడని,దేశ సంపదను పేదల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చిన సంపదను అంబానీ అదానికి దోచిపెడుతున్నాడని రాష్ట్ర నాయకులు యరా శ్రీనివాస్ అన్నారు.సమస్యల పరిష్కారం చేతకాక పేదలు తినే తిండి మీద,కట్టుకునే బట్టల మీద,మనుషుల ఆహార అలవాట్ల మీద ఆంక్షలు విధించి దళితులను,గిరిజనులను మహిళలను మత ఉన్మాదం తోటి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పేదలు ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలు మహిళలకు ప్రతినెలా 2500 ఇస్తానని హామీ ఇచ్చారు.అమలు చేయాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనిని విస్తరిస్తామని రోజు కూలి 400 రూపాయలు ఇస్తామని సంవత్సరంలో 150 రోజులకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .వలసల నివారణ కోసం ఉన్న ఊర్లోనే ఉపాధి కోసం పనులు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు .సమగ్ర కూలి చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో చట్టం చేయాలని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలీరేట్లను నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లా నాయకులు కొండ బోయిన నాగేశ్వరరావు, బాదావత్ శ్రీనివాస్,రైతు సంఘం నాయకులు వింజ నాగభూషణం,దుగ్గి కృష్ణ, అంబటి శ్రీనివాసరెడ్డి, తదితరులు మాట్లాడారు. అనంతరం కిన్నెర రామచంద్ర అధ్యక్షులుగా ఆమంచి అంజయ్య కార్యదర్శిగా మరో 15 మందితో కమిటీ ఎన్నికయింది మహాసభకు ముందు ముఠామేస్త్రి ఉప్పరి ఎల్లమ్మ జండా ఆవిష్కరించారు. తదితరులు పాల్గొన్నారు

# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు**

**పోలీస్ శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**గణపతి మండపాల ఆర్గనైజర్లకు అవగాహన**

**రామన్నపేట, ఆగస్టు 23 (జనంసాక్షి):**
రామన్నపేట మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై డి. నాగరాజు ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారి అనుమతి, సంబంధిత శాఖల అనుమతి, విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిర్వహించాలన్నారు. గణేష్ మండపాల పోర్టల్ లో ఆర్గనైజర్ల వివరాలను నమోదు చేసి లాగిన్ అవ్వాలని సూచించారు. అదేవిధంగా గణపతి విగ్రహాలు రోడ్ బ్లాక్ చేసి పెట్టకూడదని, భారీ సౌండ్ సిస్టం, డీజే లను పెట్టడానికి అనుమతిలేదని, విగ్రహాల దగ్గర నిమజ్జనం అయ్యేంతవరకు ఆర్గనైజర్లు రాత్రి వేళలో మండపాల దగ్గర ఉండాలని అన్నారు. గణేష్ మండపాల దగ్గర ఫైర్ ప్రికాషన్స్ ఇసుక, వాటర్ పెట్టుకోవాలని, విగ్రహ నిమజ్జన రూట్,ప్లేస్ ముందుగా తెలపాలని అన్నారు.గణేష్ లడ్డు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు సూచనలు పాటించి ఏటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎవరైనా సూచనలు ఉల్లంఘించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గణపతి మండపాల నిర్వహకులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్య పరిష్కరిస్తాం : ఆర్డిఓ రమణ రెడ్డి

**చందంపేట ఆగష్టు 23 (జనంసాక్షి):**
చందంపేట మండలం రేకులగడ్డ గ్రామపంచాయతీ లో జరిగిన గ్రామ సభ శనివారం దేవరకొండ ఆర్డీఓ మాట్లాడుతూ...గతంలో ధరణి లో జరిగిన అవకతవకుల సమస్యల గురించి పూర్తి స్థాయిలో సర్వే చేసి భూ సమస్య ను శాశ్వత పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని వారన్నారు. కొత్తగా వచ్చిన భూ భారతి చట్టం ప్రకారం రైతులకు అన్యాయం జరగకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నట్లు



వారన్నారు సమస్య ఉన్న ప్రతి రైతు వచ్చి తమ అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అదేవిధంగా రేకులగడ్డ గ్రామపంచాయతీ రెవెన్యూ శివారులో ఉన్న రైతుకు భూమి సర్వే చేసి వారికి పట్టాలిచ్చే బాధ్యత తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు సమస్యతో బాధపడుతున్న రైతులు అధికారులకు సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు .ఈ కార్యక్రమంలో చందంపేట తహసిల్దార్ శ్రీధర్ బాబు, మరియు వారి రెవిన్యూ సిబ్బంది, సర్వేర్ , ఫారెస్ట్ అధికారులు, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

# మండలకేంద్రానికిఅనుసంధానంగా బీటీ రోడ్లను ఏర్పాటు చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్

**మాడ్గులపల్లి ఆగస్టు 23(జనంసాక్షి):**
సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శనివారం రెండవ రోజు మండలం లోని గ్యారకంటపాలేం నుండి మొదలై పూసలపాడు మీదగా గజాలాపురం అడ్డ రోడ్ నుండి అభంగాపురం, చింతలగూడెం కుక్కడం ,గంద్రవానిగూడెం , ఇస్కబావిగూడెం మీదుగా తోపుచర్ల నుండి బొమ్మకల్ వరకు యాత్ర కొనసాగింది యాత్రలో భాగంగా ప్రజలు అనేక సమస్యలను పాదయాత్ర బృందం దృష్టికి తీసుకుని వచ్చారు. గ్యార కంటపాలెం నుండి పూసలపాడు వచ్చే దారిలో పెద్దవాగు వద్ద వర్షాలు ఎక్కువగా రావడంతో అక్కడ వ్యవసాయ పనులు, రవాణా కు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని తక్షణమే అక్కడ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరారు. పూసలపాడు నుండి గజలాపురం అడ్డరోడ్ వరకు గత 25 ఏళ్ల క్రితం బీటీ రోడ్డు వేయడం జరిగింది, ప్రస్తుతం రహదారి గుంటలు పడి వర్షం వస్తే నడవడానికిసైతంఇబ్బంది గా ఉండడంతో ప్రయాణికులు వాహనదారులు నడకనవెళ్లే ప్రజలుఅనేక ఇబ్బందులకు గురైప్రమాదాలు జరుగుతున్నాయని యాత్ర బృందానికి తెలియజేయడం జరిగింది గజాలపురం అడ్డరోడ్డు నుండి అభంగాపురం వెళ్ళు దారిలో రైల్వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ గతంలో తీయడం జరిగిందని అండర్ పాస్ లో వర్షం నీరు చేరి పిల్లలు ఈత కొట్టే విధంగా స్విమ్మింగ్ పూల్ ను తలపిస్తుందన్నారు. దీంతో గజాలాపురం అడ్డరోడ్డు నుండి అభంగాపురం వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని యాత్ర బృందం డిమాండ్ చేస్తుందన్నారు .కుక్కడం గ్రామపంచాయతీ నుండి గంద్ర వానిగూడెం, ఇస్కబావిగూడెం వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేసి మండల కేంద్రానికి అనుసంధానంగా రవాణా సౌకర్యం కల్పించాలని గతంలో పలుమర్లు ఇస్కబావిగూడెం నుండి గంద్రవానిగూడెం వరకు బిటిరోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించిన స్పందించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు యాత్ర బృందానికి తెలియజేయడం జరిగింది పూసలపాడు గ్రామంలో మిషన్ భగీరథ నీరు గత రెండు నెలల నుండి గ్రామంలోని రావడంలేదని , గజాలపురం అభంగాపురం గ్రామాలలో గత రెండు నుంచి మూడు నెలల నుంచి మిషన్ భగీరథ నీళ్లు లేకపోవడంతో నిరుపేదప్రజలు ప్రతిరోజు మంచినీళ్లు కొనుగోలు చేసుకోలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మండల కేంద్రానికి కనెక్టివిటీ రోడ్లను ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చాలని పాదయాత్ర బృందం డిమాండ్ చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీకర్, మమత, గడగోజు వెంకటాచారి, నాగయ్య, నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోరంపల్లి బంజర సంతలో దొంగల చేతివాటం

○ ఆరుగురి సెల్ఫోన్లు మాయం ○ ఇద్దరి సెల్ఫోన్లు, ఏటీఎం కార్డు నుంచి రూ.48 వేల నగదు విత్ డ్రా





**బూర్గంపహాడ్ ఆగష్టు 23 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర లో ప్రతి గురు, శుక్రవారాల్లో పశువులు, కూరగాయల సంత నిర్వహిస్తుంటారు. ఈక్రమంలో శుక్రవారం జరిగిన సంతలో కొందరు గుర్తుతెలియని దుండగులు కూరగాయలు, ఇతరత్రా నిత్యావసరాలు కొనుగోలు చేయడానికి వచ్చిన వినియోగదారుల వద్ద ఉన్న సెల్ఫోన్లను దొంగిలించారు. మోరంపల్లి బంజర కు చెందిన కొప్పుల రవి, చేతులపెద్దవీర్రాజు, అంజనాపురం గ్రామానికి చెందిన బాణావత్ రామ్మూర్తి, పినపాక పట్టీనగర్ కు చెందిన భిక్షం, టేకులచెరువు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులకు చెందిన సెల్ఫోన్లు చోరీకి గురయ్యాయి. అయితే ఎవరికి వారు తమ మొబైల్ చోరీ చేశారంటూ సంతలో చెప్పడంతో మొబైల్ ఫోన్లు పోయిన వ్యక్తులంతా ఒక్కచోటకు చేరడంతో సంతలో గందరగోళం నెలకొన్నది. ఈ క్రమం లో సెల్ఫోన్ పోయిన బాధితులు శనివారం బూర్గంపహాడ్ పోలీసుస్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు రావడంతో ఈ విషయంవెలుగులోకి వచ్చింది. పోలీసులు ఫిర్యాదుకు సంబంధించి చలానా తీయాలని సూచిండంతో బాధితులు మీసేవా వద్దకు వెళ్లి చలానా తీయించుకుని తమ తమ బ్యాంకు బ్యాలెన్సు అకౌంట్ బుక్ ద్వారా తనిఖీ చేసుకున్నారు. అయితే ఇందులో కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్న కొప్పుల రవి అకౌంట్ నుంచి రూ.29,500లు ఫోన్ పొచ్లో ఉన్న ఏటీఎం కార్డు ద్వారా విత్ డ్రా చేసుకోగా, పినపాక పట్టీనగర్ కు చెందిన రైతు భిక్షం ఫోన్పే ద్వారా రూ.18 వేలు విత్ డ్రా అయినట్లు గుర్తించారు. ఆ తర్వాత ఈ విషయాన్ని కూడా స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ఇదిలా ఉండగా సంత నిర్వహణ విషయంలో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా, సంత జరుగుతున్న సమయంలో బ్లూకోట్ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ పండుగ ఉత్సవాలు జరుపుకోవాలి

○ గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి ○ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు
○ చట్టానికి లోబడి ఉండాలి ○ డీజేలు సౌండ్ సిస్టం మైకులకు విద్యుత్ వినియోగానికి
○ పోలీసు శాఖ విద్యుత్ శాఖ అధికారుల పర్మిషన్ తీసుకోవాలి ○ సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి కామేపల్లి ఎస్సై బి సాయికుమార్



**కామేపల్లి,ఆగస్టు 23 జనం సాక్షి:** గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలని సింగరేణి సిఐ బి తిరుపతి రెడ్డి,కామేపల్లి ఎస్సై బి సాయి కుమార్ అన్నారు.కామేపల్లి పీఎస్ లో శనివారం ఏర్పాటు - చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. గణేష్ ఉత్సవ కమిటీ- సభ్యులు మండపాలు ఏర్పాటు -కు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు- చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని పేర్కొన్నారు.ప్రజా రవాణా కి ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు- చేసుకోవాలని సూచించారు.స్థలం ఏర్పాటు- కోసం సంబంధిత శాఖ వారితో అనుమతులు తీసుకోవాలని అన్నారు. నిర్వాహకుల ఫోన్ నెంబర్లను ఏర్పాటు- చేసుకోవాలని,సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్ ఉపయోగించుకోవాలని తెలిపారు.శోభయాత్ర సమయాల్లో డీజే లను ఉపయోగించ రాదని పేర్కొన్నారు.మద్యం సేవించడం అసభ్యకరమైన నృత్యాలు,పేకాట పూర్తిగా నిషేధించడమైందని వివరించారు. పోలీస్ అధికారులు వచ్చినప్పుడు పాయింట్ పుస్తకం విధిగా సంతకం చేయించుకోవాలని అన్నారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవద్దని ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులను లేదా, 100 నంబర్ ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరత్నం స్టేషన్ సిబ్బంది. ప్రశాంత్. కలాం. అంజి.అన్ని మతాల గురువులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

## గుగులోతు రాజారాం ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ జిల్లా సెక్రెటరీ



**తుంగతుర్తి ఆగస్టు 23 (జనంసాక్షి)** కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు అమరవీరులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి సంఘం నుండి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వివిధ రంగాల్లో సుదీర్ఘంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన మహనీయుడని నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ప్రజా సమస్యలు పరిష్కరించడం లో ఎనలేని కృషి చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం కార్మికుల రైతాంగం కోసం అనునిత్యం పార్లమెంట్లో తన గళాన్ని విప్పిన మహనీయుడని అన్నారు ఆయన లేని లోటు తీరనిధని అన్నారు. పేద ప్రజల కోసం పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డి కి దక్కిందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోట రామస్వామి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి సతీష్ నాయకులు నరసయ్య ప్రతాప్ నాగయ్య నాకు బిక్షం సతీష్ శ్రీను ఆంధ్రయ హైమద్ నరేష్ నజీర్ సైదులు మహేష్ వెంకన్న మధు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పలు సమస్యలపై చింతకాని తసీల్ధార్ వినతిపత్రం

## అందజేసిన మండల బిజెపి నాయకులు

**చింతకాని, ఆగష్టు 23 (జనంసాక్షి)** చింతకాని మండలంలో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ముఖ్యంగా మండలంలో పలు గ్రామాలలో అనేక రోడ్డు సమస్యలపై, అలాగే చింతకాని మండలానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, తిమ్మినేనిపాలెంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,సైడ్ కాలువలు పూడికలు తక్షణమే పరిష్కరించి ఉన్నత అధికారులు, కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లి చింతకాని మండలంలో సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేకల నాగేంద్ర హాజరయ్యారు. ఆలాగే ప్రబారి మందడపు సుబ్బారావు, కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.



# లక్ష్య ఉన్నత పాఠశాలలో గ్రూప్ ఇనాగరేషన్

**హాలియా ఆగస్టు 23 జనంసాక్షి** అనుముల మండల పరిధిలోని లక్ష్య పాఠశాలలో శనివారం నాడు గ్రూపు ఇనాగరేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాలియా ఆల్ ఎస్ ఐ సాయి ప్రశాంత్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన మార్చి ఫస్ట్ ఫరే డ్ ఆర్మీ లను ఎంతగానో ఆకట్టుకునేయని అన్నారు విద్యార్థుల క్రమశిక్షణ ఎంతో ముచ్చటేసిందని ఇదే క్రమశిక్షణతో జీవితంలో పాటిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని కొని ఆడారు ఈ సందర్భంగా పాఠశాలలో ఎన్నికైన కీర్తన ఎస్ పి ఎల్ గా వేద ఏపీఎస్ ఎల్ గా దుర్గదీక్షిత కీర్తన కృష్ణ. మునిషా చేత ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్గా తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీ,ఎమ్మెల్యే కు వినతి



**రామన్నపేట, ఆగస్టు 23 (జనంసాక్షి):** ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, ఎమ్మెల్యే వీరేశంకు రామన్నపేట - కొమ్మాయిగూడెం రహదారిలో ఇటీవల 35 కోట్లతో మంజూరైన నూతన సబ్ కోర్టు భవనానికి, రోడ్డు,నూతన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఎంపీ, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించి త్వరితగిన కల్వర్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంఏ మజీద్, సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, శ్రావణ్, బాలరాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పించాలి

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో



**బూర్గంపహాడ్ ఆగష్టు 23 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలో శనివారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమా అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి రాముల వారి సాక్షిగా ప్రభుత్వం ప్రకటన చేసే వరకు వివిధ రూపాల్లో ఉద్యమాలు చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో భాగంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ చదువులు చదివించాలని, ఉద్యమ కారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, ఉద్యమకాండ పిల్లలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తోడేటి సత్యనారాయణ, పోడియం నరేంద్ర, సోమయ్య, పేరాల శ్రీనివాసరావు, భాగి వెంకట్రావు, నల్లమోతు సురేష్, దాసరి సాంబ, గుర్రాల సుదర్శన్, కొండగట్టు ప్రసాద్, కో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 25న జరిగే సత్యాగ్రహ దీక్షకు వేలాదిగా తరలిరావాలి

## బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ



మునగాల, ఆగష్టు 23 (జనంసాక్షి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యామ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి, రాజ్యాంగంలోని 246 డి6 టి6 చట్టం ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, ఇది సరికాదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బిసి బిల్లులు గవర్నర్ ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదన్నారు. కోర్టులు కూడా బిసి రిజర్వేషన్ కు వ్యతిరేకంగా ఉన్నాయనే వాదన కూడా వినపడుతుందని, అలా అయితే, దీనిపై న్యాయ పోరాటం చేయాల్సిందేనన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించని పక్షంలో యుద్ధం తప్పదని హెచ్చరించారు. బీసీలంతా ఐక్యమై 25న జరిగే సత్యాగ్రహ దీక్షకు వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమరగాని వంశీ, మండవ వీరబాబు, బీసీ నాయకులు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# సంకల్ప బలమే విజయాలకు కేంద్రం

**ఖమ్మం రూరల్, ఆగష్టు 23:(జనం సాక్షి)** జె.యన్.టి.యు విడుదల చేసిన ద్వితీయ సంవత్సర ఫలితాలలో మండలం లోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు అద్భుత ఫలితాలను అందించటంతో కళాశాలలో శుక్రవారం పండుగ వాతావరణం సంతరించుకుంది. కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సంకల్ప బలంతో సకల సౌకర్యాలను కల్పించి విద్యార్థినులను తీర్చిదిద్దుతున్న ఫలితమే ఈ ఫలితాలని జె.యన్.టి.యు పరిధిలోని కళాశాలల్లోనే అత్యుత్తమ ఫలితాలను ప్రియదర్శిని సాధించటం గర్వకారణమన్నారు. ఈ ఫలితాలు మరింత బాధ్యతగా ముందుకు వెళ్ళటానికి ప్రేరణగా ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ అధ్యాపక బృందం కృషి,యాజమాన్యం నిరంతర ప్రేరణ వల్లనే అత్యుత్తమ ఫలితాలను సాధించామన్నారు. అకడమిక్ డైరక్టర్ అట్లూరి.వెంకటరమణ మాట్లాడుతూ విజయం సాధించాలన్న పట్టుదల,తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలనే దృక్పథంతో ముందుకు సాగాలనే విషయం విద్యార్థినులకు ఈ ఫలితాలు తెలుపుతున్నాయి. ఫలితాలలో యం.భార్గవి 9.2,ఎ.శ్రీజ 9,యం.సాయి ప్రవీణ 8.85,టి.నందిని 8.65,వి.దక్షిత 8.65,జి.రంజిత 8.65,కె.మైత్రి 8.65,కె.తేజస్విని 8.65 జి.పి.ఎ సాధించారు. 8 జి.పి.ఎ సాధించినవారు ముప్పై మంది ఉండటం గమనార్హం. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.





నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలో పి.ఏ.పల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘము కు యూరియా వచ్చిందని రైతులకు సమాచారం అందడంతో ఉమ్మడి మండల వ్యాప్తంగా రైతులు ఉదయం 6 గంటల నుండే తమ చెప్పులను క్యూ లైన్ లో పెట్టి నిలుచున్నారు. గత పది రోజుల నుండి యూరియా దొరకకపోవడంతో రైతులు సొసైటీ కేంద్రానికి ఒక్కసారే గుంపులు గుంపులుగా తరలి రావడంతో వ్యవసాయ శాఖ,సొసైటీ అధికారులు పోలీసుల ప్రహార నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక్కో వ్యక్తికి రెండు బస్తాల చొప్పున యూరియా ను పంపిణీ చేశారు. ఆలస్యంగా వచ్చిన కొంత మంది రైతులకు యూరియా దొరకకపోవడంతో అసహనం వ్యక్తం చేసి వెనుదిరిగారు. ఇప్పటికైనా రాష్ట్ర,జిల్లా పరిపాలన యంత్రాంగం అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రావుల పాండు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి మద్దిమడుగు ప్రభాకర్, సొసైటీ సిబ్బంది కొండమీది బిక్షం,కంభంపాటి మహేష్, పంకేష్ యూరియా పంపిణీ చేసిన వారిలో ఉన్నారు.

పి.ఏ.పల్లి @ జనంసాక్షి

# చిట్టి చేతులు - గట్టి సంకల్పం

## స్మార్ట్ కిడ్జ్ లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథుల తయారీ


## మట్టి గణపయ్యలను తయారు చేసిన చిట్టి చేతులు

## చైతన్య పరిచిన ఎకో ఫ్రెండ్లీ అవగాహన ర్యాలీ









**ఖమ్మం ఆగష్టు 23, (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో ఎకో ఫ్రెండ్లీ గణనాథులను తయారు చేసి అందరికీ స్ఫూర్తి నిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ గణ పయ్యాలనే పూజించాలని తెలియజేస్తూ చిన్నారులు ఉత్సాహంగా ఎకో ఫ్రెండ్లీ గణపతులను తయారు చేశారు. వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను అందంగా రూపొందించారు. మట్టి గణపయ్యలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. పలు రకాల కూరగాయలతో, పండ్లతో ,పూలతో ,దినుసులతో, బియ్యం, బిస్కెట్స్ , ఇడ్లీ, ఆకులు పలు రకాల ఆకృతులలో గణనాథులకు రూపం ఇచ్చారు. అనంతరం చిన్నారులు రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో నగరంలోని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపయ్యలనే పూజించాలని,పర్యావరణాన్ని రక్షించాలని, రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలను పూజించకుండా పర్యావరణా నికి రక్షణ కల్పించాలని కోరుతూ జరిపిన ర్యాలీ అందరిని విశేషంగా ఆకట్టుకుని, చైతన్యపరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, భక్తులందరూ మట్టి వినాయకులతోనే గణేష్ వేడుకలను, పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పర్యావరణాన్ని, చెరువులను, నీటి వనరులను కాలుష్యరహితంగా ఉంచడానికి ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలకే పూజలు జరపాలని తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తమ పాఠశాలలో కాలుష్యరహిత పర్యావరణ రక్షణ కోసం ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులతోనే మట్టి గణపయ్యలు తయారు చేయడం జరిగిందని తెలిపారు గణేష్ వేడుకలను పర్యావరణహితంగా, ఆధ్యాత్మికంగా, కాలుష్య రహితంగా ప్రజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్

**వైరా ఆగష్టు 23 (జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని మిషన్ భగీరథ పథకం వద్ద కార్మికుల వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు. మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు వేతనాలు చెల్లించాలని హెడ్ వర్క్ వద్ద నీటి సరఫరా బంద్ చేసి మిషన్ భగీరథ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో 18 మండలాలకు త్రాగునీటి సరఫరా బంద్ అయింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 600 మంది కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో త్రాగునీటి కోసం స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు మద్దెల రవి మాట్లాడుతూ ఎల్ అండ్ టి కంపెనీ లో 463 మంది కార్మికులు ఎస్.కె ఎలక్ట్రికల్ కంపెనీ 9 మంది కి 13 నెలలు మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి : బిజెపి

**పెనుబల్లి, ఆగస్ట్ 23 (జనంసాక్షి)**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ, మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలోశనివారం పెనుబల్లి తాసిల్దార్ ఎస్ వి నారాయణమూర్తి కి వినతి పత్రం అందించారు, పెనుబల్లి మండలం లో అర్హులైన ప్రతి ఒక్క రీకి ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ శుభ్రం చేయాలని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాము, గాయం నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కొనకళ్ళ వెంకటస్వామి,మండల కార్యదర్శులు వంగల సత్యనారాయణ రెడ్డి, కోట సుధాకర్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, ఎస్సీ మోర్చా పేర్ల మహేష్, మహిళా మోర్చా భూక్య తిరుపతమ్మ, యువ మోర్చా కాటిన శివకృష్ణ, చెన్ను మోహన్ రావు, చావల బాబు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరాదరణకు గురైన వయో వృద్ధులను ఆదరరించండి

## మధిర సీనియర్ సివిల్ జడ్జి: యన్. ప్రశాంతి

**మధిర, ఆగస్టు 23 జనం సాక్షి:**
సమాజంలో నిరాదరణకు గురైన వయో వృద్ధులను ఆదరించాలని, అట్టి వారి కోసం భారత ప్రభుత్వం 2007 లో వయో వృద్ధుల సంక్షేమ చట్టం తీసుకోచ్చిందని, వృద్ధ తల్లిదండ్రులను వారి కుమారులు లేదా కమార్తెలు వారి కనీస అవసరాలను తీర్చాలని తల్లిదండ్రుల మధిర సీనియర్ సివిల్ జడ్జి యన్. ప్రశాంతి తెలిపారు . తెలంగాణా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన న్యాయ చైతన్య సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, తల్లిదండ్రుల స్థిర ఆస్తులను ముందుగానే రిజిస్ట్రేషన్ చేయించుకొని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి తల్లిదండ్రులు ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేస్తే అట్టి రిజిస్ట్రేషన్ చెల్లదని ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చే అవకాశం వుదని ఆమె పేర్కొన్నారు. వయో వృద్ధుల హక్కుల గురించి వివరించారు. ఈ చైతన్య సదస్సు లో న్యాయవాది చావలి రామరాజు, రిటైర్డ్ ఉద్యోగులు మాధవరపు నాగేశ్వరావు, యండ్రపల్లి పద్మావతి, వెంకటేశ్వర రావు ఇతర రిటైర్డ్ ఉద్యోగులు పారా లీగల్ వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.





## ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

### 4 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

**టేకులపల్లి, ఆగస్టు 23(జనంసాక్షి):**
మండలంలోని బోడు, సుక్కాల బోడు, రేగుల తండ, టేకులపల్లి, బొమ్మనపల్లి, సూర్య తండా, చంద్రు తండా గ్రామాలలో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. (04) లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని ధారావత్ నాగరాజు, గుగ్గిల రవిలపై కేసునమోదు . చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు.ఈ దాడులలో ఎస్ఐతో పాటు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది రామక్రిష్ణ గౌడ్, వెంకట నారాయణ,సుమంత్, రమేష్ పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానంపై ఉధృతమైన ఉద్యమా లను నిర్మించాలి

## ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం

**టేకులపల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి):**
శాస్త్రీయ విద్యా విధానంపై ఉధృతమైన ఉద్యమాలను నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి జె గణేష్ అన్నారు. శనివారం టేకులపల్లి మండల మహాసభను జూనియర్ కళాశాలలో నిర్వహించారు.టేకులపల్లి మండల నాయకులు ఎ లోకేష్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి జె.గణేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని,సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని,ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం, ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తు న్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక వత్తిడికి గురి చేస్తు, వారిని బలి తీసుకుంటున్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని విమర్శించారు. సమస్యలను అనేక ఆందోళనలతో విన్నవించిన ప్రభుత్వం స్పందించే పరిస్థితి లేదని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో విద్యారంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ సభలో నాయకులు ఎ. లోకేష్ బి. ప్రశాంత్. రాజేశ్వరి,ఉష, దీపిక, సాయి కిరణ్,ఎం. ఉపేందర్, తిలక్, ఆనంద్ పాల్గొన్నారు.






## ఘనంగా మహాలక్ష్మి యాగం

**హాలియా ఆగస్టు 23 జనంసాక్షి**
శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకొని హాలియా స్వయం భూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం లో మహాలక్ష్మి యాగం నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకుడు గోవర్ధన రాఘవచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు భవిష్యత్తులతో నిర్వహించారు అనంతరం హైదరాబాద్ కు చెందిన శ్రీలత, రాఘవేంద్ర రెడ్డి దంపతులు సహకారం తో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. పరిసర గ్రామ భక్తులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు శ్రీరామ చార్యులు, , తదితరులు పాల్గొన్నారు.



గత ప్రభుత్వమిచ్చిన జీవో నెం.28 కు నిరసనగా..

# సీపీఎస్ ఉద్యోగుల బ్లాక్ డే విజయవంతం

- జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, విద్యా సంస్థలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన
- జీవో నెం.28 ను రద్దు చేస్తూ..పాతపెన్షన్ పునరుద్ధరణ చేపట్టాలి
- టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ డిమాండ్




**ఖమ్మం (జనంసాక్షి):**
టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా శాఖ పిలుపు మేరకు..గత టీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.28 కు వ్యతిరేకంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో, పాఠశాలల్లో,కాలేజీల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసిన ఫోటోలు CPSBlackDay హ్యాష్ ట్యాగ్ తో సోషల్ మీడియా లో హల్ చల్ చేసాయి.జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్(ఐడీవోసీ)లో జరిగిన నిరసన కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జూన్ 18,2014 న పీ ఎఫ్ ఆర్ డి ఎ ఒక లేఖ రాసింది.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ కల్పించడానికి అప్పటి తెలంగాణ ప్రభుత్వానికి అది ఒక సువర్ణావకాశం.తెలంగాణ వస్తే మా బతుకులు మారతాయని భావించిన సీపీఎస్ ఉద్యోగుల ప్రయోజనాలను కాలరాస్తూ అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ PFRDA తో ఒప్పందం చేసుకుంది.తెలంగాణ లోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని సంప్రదించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగుల మెడకు ఉచ్చు బిగించింది అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వమని అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ పునరుద్ధరణ చర్యలు చేపట్టవలసిందిగా ప్రజా ప్రభుత్వానికి ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై మాకు సంపూర్ణ విశ్వాసమున్నదన్నారు.ఒకటొకటిగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్న ప్రజా ప్రభుత్వం రేపటి కేబినెట్ భేటిలో గత ప్రభుత్వమిచ్చిన చీకటి సీపీఎస్ జీవో.28 ను రద్దు చేసి పాతపెన్షన్ పునరుద్ధరణ పై సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులు వేముల శంకర్,పవన్, గిరిజా,కేశవ లక్ష్మి,అజీ బాబా లతో పాటు టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ,టీఎస్ టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామారావు తదితర సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వరద ముంపుకు గురైన పంట పొలాలు సందర్శించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి

**బూర్గంపహాడ్ ఆగస్టు 23 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరద ముంపుకు గురైన రైతుల పొలాలను శనివారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన పత్తి రైతులకు స్థానిక తహసిల్దార్ సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు భూమి కౌవులుకు తీసుకొని ఒక్కో ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టారని, ఇటీవల గోదావరి వరద ముంపుకు పూర్తిగా రైతుని ముంచేసిందని, కౌవులు రైతులకు లక్షల్లో నష్టం జరిగి కన్నీరు మున్నీరవుతున్నారన్నారు. నష్టపోయిన రైతులందరికీ పరిహారం వెంటనే అందించాలని సిపిఎం పార్టీ తరపున జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వానికి, సంబంధిత అధికారులను కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, గుంటక కృష్ణ, %ాని% అబిదా, కనకం వెంకటేశ్వర్లు, కొమర్రాజు సత్యనారాయణ, కమటం మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ నేరేడు గొమ్ము నూతన కమిటీ ఎన్నిక

### విద్యార్థులలో దేశభక్తి పెంపుతూ భారతదేశంలో విద్యార్థులని ఒక స్టూడెంట్ ఆర్మీల తయారుచేసే సంఘం ఏబీవీపీ

**చందంపేట ఆగష్టు 23(జనం సాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పిఏ పల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున నూతన కమిటీ మరియు జూనియర్ కళాశాల నూతన కమిటీ ఎన్నిక .ఈ సందర్భంగా.కార్యక్రమంలో పాల్గొని యలమల గోపీచంద్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఆర్గనైజేషన్ ఈరోజు చూసుకున్నట్లయితే 50 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది అంటూ విద్యార్థులలో దేశభక్తి నింపుతూ విద్యార్థులను దేశం గురించి ఆలోచించే విధంగా తయారు చేసే ఆర్గనైజేషన్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ఏబీవీపీ నేరేడుగొమ్ము నూతన కమిటీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు కళాశాలలో పాఠశాలల్లో ఏబీవీపీ సభ్యత్వం నిర్వహించడం జరిగిందన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**
నేరేడు గొమ్ము నూతన నగర కార్యదర్శిగా కర్ణ కంటి శివ, జాయింట్ సెక్రటరీగా బోడ రాకేష్, ఎన్ .రామ్ చరణ్,, పి. అబిత, పి. భవాని,వైస్ ప్రెసిడెంట్ గా ఏ .అఖిల్, కే .రామకృష్ణ, సిహెచ్. పూజిత ,ఎన్. మహి , వి .వైష్ణవిహాస్టల్స్ కన్వీనర్ జి .సబిత, భూషరాజు అఖిల, కన్వీనర్ ఎం.హారిక,నేరేడు గొమ్ము మోడల్ కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా కే .చందు,కళాశాల కార్యదర్శిగా టి .శివ,జాయింట్ సెక్రటరీగా ఐ .మానస, జె. మాధురి,వైస్ ప్రెసిడెంట్ గా పి. అంజి,కళాశాల గర్ల్స్ కన్వీనర్ కె .నాగేశ్వరి,కళాశాల కేల్ కన్వీనర్ బి .శృతి, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్ము జమ్ముతీష్, చేపూరి కార్తీక్, ఐత రాజు కొండల్, రాహుల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం




**ఖమ్మం, (జనంసాక్షి):**
గత సంవత్సరం ఇస్రో చేపట్టిన చంద్రయాన్ 3 విజయవంతమైంది.ఆ సందర్భంగా భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరం ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవం గా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆగస్టు 23న దేశం అంతటా అంతరిక్ష దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు అంతరిక్ష దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, పోటీలను నిర్వహించడం జరిగింది. విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ-ఇస్రో ప్రపంచంలోనే అత్యంత ప్రముఖమైన సంస్థగా ఎదిగిందని సుమారు 104 ఉపగ్రహాలను ఒకేసారి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టగలిగేంత గొప్ప సంస్థగా ఎదిగిందని కొనియాడారు చంద్రయాన్ 3 విజయవంతం అవడంతో ప్రపంచంలోనే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యుత్తమ సంస్థగా గుర్తింపబడిందని ఆయన కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఎదిగిందని దీనితో భారత ప్రజల అందరూ ప్రపంచం ముందు అత్యంత గర్వోత్సాహాలతో తలెత్తుకు నిలబడినారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ అన్నారు.జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద శనివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానాలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ లు కలకోట లక్ష్మయ్య,జూలకంటి నాగరాజు, మిట్టపల్లి రమేష్, ట్రెజరర్ మైలవరపు సతీష్, బెజగం విశ్వనాథ్ ,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, చింత వెంకన్న, కందిబండ సూరయ్య, తల్లాడ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మృతి పార్టీకి తీరని లోటు : కల్లూరి రావులపల్లి

**భద్రాచలం ఆగష్టు 23 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా స్థానిక భద్రాచలం డివిజన్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేత అని తెలిపారు. సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ,



ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్డీఎస్ నాయుడు, మీసాల భాస్కరరావు, కొండబాబు మహేష్, పందా సత్యానంద్, సాధనపల్లి సతీష్, కంభంమెట్టు శ్రీను రామారావు, ఉమా, కుమారి తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు

**టేకులపల్లి, ఆగష్టు 23(జనంసాక్షి):**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నేత,మాజీ జాతీయ కార్యదర్శి, నల్లగొండ జిల్లా రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యులుగా కొనసాగిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతితో సిపిఐ టేకులపల్లి మండల శాఖ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుగులోతు రామచందర్ మాట్లాడుతూ ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, అనునిత్యం ప్రజల గురించి ఆలోచించి వారి కోసమే పనిచేసిన సుధాకర్ రెడ్డి ఇంక లేరు అంటే నమ్మలేకపోతున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీలో అంచలంచలుగా ఎదిగి సిపిఐ జాతీయ కార్యదర్శి స్థాయికి చేరారు. ఏ పదవిలో ఉన్న విలువలతో రాజీ పడకుండా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, ఉద్యమ నేతగా, క్రియాశీలక నాయకుడుగా పార్టీకి పనిచేసిన సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు టేకులపల్లి మండల సమితి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల సహాయ కార్యదర్శి ఐత శ్రీరాములు, గుగులోతు శ్రీను, మల్లయ్య,శ్యాం బాబు ప్రసాద్,చింటూ, సోనీ,హాంజీ,సంతోష తదితరులు పాల్గొన్నారు.



# సురవరం మరణం వామపక్ష ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 23. (జనం సాక్షి):
సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం సిపిఐ పార్టీకి మరియు వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తాలో సురవరం చిత్రపటానికి స్థానిక మండల నాయకులతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు గాలయ్య మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి గారు చిన్నప్పటినుండే వామపక్ష భావాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ లో చేరి అంచెలు గా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భంలో 21 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు తగ్గించాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి దానిని సాధించారు అదేవిధంగా నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులుగా ఉండి అనేక స్టాండింగ్ కమిటీ ల కు చైర్మన్ గా ఉండి అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం మరియు గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం చట్టం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించారని అదే విధంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీని విజయవంతంగా నడిపించడంలో ప్రముఖ పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య,, పల్లె మల్లారెడ్డి,, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రుద్ర రాములు, కాంగ్రెస్ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి, ఏపూరి సతీష్, అక్బర్ అలీ, మందుల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, కుక్కల నరసింహ, బి ఆర్ఎస్ నాయకులు తెలంగాణ భిక్షం, ముత్యాల అంజయ్య, పందుల యాదగిరి, పందుల వెంకటయ్య, సింగపంగ మల్లయ్య,, మోగదాల సత్తయ్య, ఎర్రోళ్ల లింగయ్య, భీమనపల్లి గాలయ్య, పల్లె గోపాల్ రెడ్డి, సుక్క చంద్రయ్య, పాక జంగయ్య, చిలువేరు పెంటయ్య,చింతకిందిముత్యయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మృతి పట్ల కాంగ్రెస్ నేతల సంతాపం

**ఖమ్మం (జనంసాక్షి)**



సి పి ఐ పార్టీ సీనియర్ అగ్ర నేత రెండు సార్లు ఎమ్ పి గా గెలిచిన కమ్యూనిస్టు యోధుడు తుది శ్వాస విడిచాడు.ప్రజలే తన ప్రాణం గా, ఎర్రజెండే ఆయువు గా, పార్లమెంట్ ను గడ గడ లాడించిన అత్యుత్తమ పార్ల మెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్, జిల్లా నాయకులు శెట్టి రంగారావు, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్, మాజీ ఎమ్ పి పి పగడాల మంజుల, తెలంగాణ ఉద్యమ కారుల జిల్లా నాయకులు పసుపులేటి నాసరయ్య ,కార్పరేటర్ రాపర్తి శరత్ నగర కాంగ్రెస్ నాయకులు మదూరి పూర్ణచంద్రరావు, సముద్రాల శ్రీనివాసరావు, చౌడం నరసింహరావు , జివివిఎల్ నరసింహరావు మరియు సి హెచ్ విప్లవ్ కుమార్ తదితరులు వున్నారు. జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన మన తెలంగాణ ముద్దుబిడ్డ.. విద్యార్థి దశ నుండి నేడు చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలిచిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణానికి నివాళులు అర్పిస్తూ..వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

# ప్రాణాన్ని మరింత శక్తిమయం చేసే ప్రక్రియ శంభో క్రియ

**శంభో లైఫ్ ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో అన్నదానం**

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ప్రతి ఒక్కరిలో ఉన్న ప్రాణాన్ని మరింత శక్తివంతంగా చేసే ప్రక్రియ శంభో క్రియ అని సూర్యాపేట శంభో లైఫ్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద శంభో లైఫ్ ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.అమావాస్య తిథిన అన్నదానం ఎంతో విశిష్టమైనదని తెలిపారు.శంకర్ విలాస్ సెంటర్ సమీపంలోని శంభో ప్రాణ శుద్ధి కేంద్రంలో ప్రతి రోజు ఉచితంగా శంభో క్రియ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా అనారోగ్య సమస్యలు, రుగ్మతలతో పాటు ఒత్తిడిని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు శంభో క్రియ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగా సాధనను భాగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాధకులు మాశెట్టి భాస్కర్ కవిత, దారం శ్రీనివాస్ రోజా, కొంతం



కల్పన విజయ్ రెడ్డి, రుద్రంగి కుటుంబరావు, గుండా హరినాథ్, కొండ్లే రంగయ్య, దేవరశెట్టి అన్వేష్, గోనె విజయమ్మ, బంటు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు చట్టాలు ఉపయోగించుకోవాలి : కె.సురేష్ సీనియర్ సివిల్ జడ్జి

**కోదాడ, ఆగస్టు 23 (జనంసాక్షి):**
వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా శనివారం పెన్షనర్స్ భవన్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ మాట్లాడుతూ వృద్ధులు తమకు ఉన్న హక్కులు, చట్టాలు గురించి తెలుసుకొని ఉపయోగించుకోవాలని కోరారు. సమాజంలో మానవీయ విలువలు తగ్గిఆర్థిక వ్యవస్థతో మమేకమై వర్ధిల్లుతుంది.ఆస్తుల పంపకాలు, ఇతర ఆర్థిక పరమైన విషయాల్లో సమస్యలు వస్తున్నా యని, వయోవృద్ధులుగా ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తు న్నారని అప్పుడు ట్రిబ్యునల్, కోర్టులను ఆశ్రయించి పొందాలన్నారు.వయోవృద్ధుల సమస్యలు పరిష్కారం కోసం చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ ద్వారా వయోవృద్ధుల సంక్షేమం కోసం,హక్కుల కోసం పని చేస్తుందన్నారు. మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి. ఉమర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు.ఆదాయ పన్ను, బ్యాంకు రాయితీలు, ఆర్టీసీ,రైల్వే,ఇతర ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. అలాగే కోర్టుల్లో కూడా జీవనభృతి కోసం కేసులు వేసుకోవచ్చని,అలాగే ప్రాపర్టీ గిఫ్ట్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ,నాయకులు,బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు,గడ్డం నర్సయ్య, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు,హేమలత,, లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది,



సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో రోడ్డెక్కిన రైతులు

## యూరియా కట్టకోసం తిప్పలు





**కారేపల్లి, అగష్టు 23 (జనసాక్షి) :** యూరియా కట్ట కోసం రైతుకు తిప్పలు తప్పటం లేదు. రెండు రోజులుగా యూరియా కోసం ఎదురుచూస్తున్నా రాక పోవటంతో రైతుకు కోపం కట్టలు తెంచుకుంది. తమకు యూరియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కారేపల్లిలో రైతులు శనివారం రోడెక్కారు. కొమరం భీం సెంటర్‌లో రోడ్డుపై రైతులు భైటాయించి అందోళనకు దిగారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని, వెంటనే అధికారులు స్పంధించి కారేపల్లి సోసైటీకి యూరియా రప్పించాలని డిమాండ్ చేశారు. రైతులు అందోళన చేస్తున్నవిషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర యూరియా కొరత లేకుండా చూడాలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బైరు గోపీ రైతులతో మాట్లాడి వారిని సముదాయించారు. అందోళన వద్దకు మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్‌కుమార్ చేరుకోని రైతులతో మాట్లాడారు. యూరియా కోసం ఉన్నతాధికారులతో మాట్లాడారు. 15 టన్నుల యూరియా ఆదివారం కారేపల్లి సోసైటీకి రప్పించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏవో రైతులకు తెలిపారు. దానిని ఆదివారమే పంపిణీ చేపట్టుతామని రైతులకు ఏవో హామీ ఇవ్వటంతో వారు శాంతించారు.

# కేంద్ర,రాష్ట్ర పాలకులకు పట్టని రైతు గోస

**❑కొరత లేదంటూనే సరఫరా చేయని యూరియా ❑ సీపీఐ(ఎం) మాజీ సర్పంచ్ కరపతి రాములు వర్ధంతి**

**కారేపల్లి,అగష్టు23(జనసాక్షి) :** రాష్ట్రానికి యూరియా సరఫరాలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ వివక్షత, ముందుచూపులేని రాష్ట్ర ప్రభుత్వ చేతలతో రైతులు గోస పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో మాజీ సర్పంచ్ అమరజీని కరపటి రాములు 12 వ వర్ధంతి నిర్వహించారు. పార్టీ పతాకాన్ని కరపటి సీతారాములు అవిష్కరించారు. ఈసందర్భంగా దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగిన సభలో బంతు రాంబాబు మాట్లాడుతూ యూరియా కొరత కు బాధ్యులు మీరంటే మీరని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆరోపించుకుంటూ రైతులను పట్టించుకోవటం లేదన్నారు. రైతులు చేలు పనులు పక్కన పెట్టి యూరియా కోసం తెల్లవార్లు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా సరఫరాపై రైతులకు సరైన సమాచారం ఇవ్వక పోవటంతో రైతులలో అసహానం పెరిగి స్వచ్ఛంధంగా రోడ్డెక్కుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై 11 శాతం పన్నులు ఎత్తివేసి దేశంలోని పత్తి రైతుల తీవ్రంగా నష్టపోనున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల లబ్ధికోసం హామీలు ఇచ్చి వాటిని అమలుకు ఎలాంటి కార్యాచరణ కు దిగక పోవటంతో ప్రజలను మోసం చేయటమేనన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమరులైన కరపటి రాములు వంటి త్యాగధనుల స్ఫూర్తిపోరాటాలకు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. కరపటి రాములు కుటుంబం పార్టీ బలమైన శక్తి ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర,



డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు సురభాక ధనమ్మ, వల్లేబోయిన కొండలరావు, యనమనగండ్ల రవిబాబు, సురభాక సర్వయ్య, మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి, నాయకులు కరపటి లక్ష్మయ్య, మన్నెం బ్రహ్మయ్య, ధరావత్ రవికుమార్, బచ్చల వెంకన్న, బచ్చల బుజ్జమ్మ, ధరావత్ సరిత, అంగడి వెంకన్న, ధరావత్ లాలు, ఈసం వీరస్వామి, భూక్య శ్రీను,వెంకటేష్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ అగ్ర నేత సూరవరం సుధాకర్ రెడ్డికి నివాళులు

**దేవరకొండ, ఆగస్టు 23 (జనంసాక్షి)** సిపిఐ దిగ్గజ నేత,మాజీ ఎంపీ కామ్రేడ్ సూరవరం సుధాకర్ రెడ్డి మరణ వార్త విని దేవరకొండ సిపిఐ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సంతాపం వ్యక్తం చేశారు. సిపిఐ మండల పార్టీ కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మొదలైన, రాజకీయ ప్రస్థానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా,సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,బడుగు, బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆహోర్నిశలు ప్రజా పోరాటాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముందు భాగంలో ఉండుటకు ఆయన వంతు కృషి చేసే వారాని అన్నారు.వారి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి తీరని లోటని అన్నారు.సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట రాములు,నీల వెంకటయ్య, కిన్నెర యాదయ్య, పట్టణ సహాయ జూలూరు జ్యోతిబసు,ఎండి మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల



చింతలపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



# గురుకులాలను తనిఖీ చేసిన అధికారులు

కారేపల్లి,అగష్టు23(జనసాక్షి) : కారేపల్లి మండలంలోని కారేపల్లి మోడల్‌స్కూల్, గాంధీనగర్ గిరిజన సంక్షేమ గురుకులం, తెలంగాణ ఏకలవ్య మోడల్‌గురుకులంలను మండల అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. మోడల్ స్కూల్, గిరిజన గురుకులాలను ఏంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావులు, ఏకలవ్య పాఠశాలను వ్యవసాయాధికారి బట్టు అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్‌లు తనిఖీలు చేసారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతులు, వంట రూము, స్టాక్ రూములను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశానుసారం వేడి వేడి అన్నం వడ్డించాలని, మెనూ క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మండల ప్రత్యేక అధికారి ,ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు

**మాద్గులపల్లి ఆగస్టు 23(జనంసాక్షి):** సీజనల్ వ్యాధులను అరికట్టి అంటూ రోగాలను అరికట్ట ఎందుకు అప్ర మత్తతతో ఉండాలని మాద్గులపల్లి మండల ప్రత్యేకఅధికారి ,ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జి . వెంకటేశ్వర్లు అన్నారు . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నము మాద్గులపల్లి మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ మీటింగ్ హాల్ లో మండల స్థాయిఅధికారులు , గ్రామ పంచాయతీ కార్యదర్శు లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వివిధ శాఖలకు సంబంధించిన అంశాలను చర్చించారు . వర్షా కాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పైన ప్రజలను అప్రమత్తం చేసేందుకుగాను మండలం లోని 28 గ్రామపంచాయతీలలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరారు. వర్షాకాలంలో పశువులకు వ్యాపించే వ్యాధులపై పరిషపోషకులకు అవగాహన కల్పించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వీధి కుక్కలు ఇతర జంతువుల పెంపకంపై అవగాహన కల్పించాలని మండల పశువైద్యాధికారిని కోరారు. వానకాలం సీజన్ లో రైతులు సాగు చేస్తున్న పంటలకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి అక్రమ యూరియా నివారణ విషయంలో తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి కి సూచించారు. వివిధ శాఖ లకు సంబంధించి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను అమలు చేయడంలో అధికారులు పారదర్శకతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ సంగీత, మండల వ్యవసాయ అధికారి శివరాం కుమార్, పశువైద్యాధికారి రుద్రాక్షి వినయ్ కుమార్, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సుచరిత తో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నూతన నగర కమిటీ ఎన్నిక

### దుగ్యాల మోడల్ జూనియర్ కళాశాల యందు ఏబీవీపీ సభ్యత కార్యక్రమం






**పి.ఏ.పల్లి,ఆగస్టు 23 (జనంసాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పి.ఏ.పల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున నూతన నగర కమిటీ మరియు జూనియర్ కళాశాల కమిటీని నల్గొండ విభాగ్ హాస్టల్ కమిటీ కన్వీనర్ యలమల గోపీచంద్ ఆధ్వర్యంలో వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఒక ప్రొఫెసర్, నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఆర్గనైజేషన్ ఈరోజు 50 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది అని అన్నారు.విద్యార్థులలో దేశభక్తి నింపుతూ,విద్యార్థులను దేశం గురించి ఆలోచించే విధంగా తయారు చేసే ఆర్గనైజేషన్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు.ఈ సందర్భంగా మోడల్ జూనియర్ కళాశాల యందు సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా పి.ఏ.పల్లి నూతన నగర కార్యదర్శిగా రాయనబోయిన శివ సాయి,జాయింట్ సెక్రటరీగా సాంబశివ, జీ.మనీ,జె.నందిని,వైస్ ప్రెసిడెంట్ గా సిహెచ్.కార్తీక్,బి.అరవింద్,సిహెచ్.సుమత,నగర గర్ల్స్ ఇంచార్జ్ గా జే.పూజ,నగర హాస్టల్స్ కన్వీనర్ రాజలక్ష్మి,నగర స్టూడెంట్ ఫర్ సేవ జె.సాత్విక,ఎం. దివ్య,పి.ఏ.పల్లి మోడల్ కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా శివ కుమార్,కళాశాల కార్యదర్శిగా బి.ఈశ్వర్,జాయింట్ సెక్రటరీగా ఎస్.నంద కిషోర్,ఎం. లావణ్య,వైస్ ప్రెసిడెంట్ గా పి.అంజి,కళాశాల గర్ల్స్ కన్వీనర్ ఎల్.అఖిల,కళాశాల కేల్ కన్వీనర్ గా కె. హరిణి ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో దమ్ముజు అమితేష్, చేపూరి కార్తీక్,ఐతరాజు కొండల్, రాహుల్,రాకేష్, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల దర్యాప్తులో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

సైబర్ నేరాల దర్యాప్తులో అవగాహన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరచడం ఈ శిక్షణ లక్ష్యమని అన్నారు. సైబర్ నేరాల వల్ల సమాజంలో పెరుగుతున్న ప్రమాదాన్ని వివరించారు. సైబర్ నేరాల దర్యాప్తు పద్ధతులు, డిజిటల్ ఫోరెన్సిక్, ఆధారాల సంరక్షణ, ఆన్‌లైన్ మోసాల గుర్తింపు నివారణ, బ్యాంక్ ల నగదు స్వాధీనం, బాధితులకు అందించు విధానాలు, నివేదిక ప్రక్రియలు గురించి అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ శాఖ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై మరింత ప్రభావవంతంగా స్పందించగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.బాధితుల పట్ల సాదరంగా స్పందించాలని, వారు ఫిర్యాదు చేసే స్థితిలో లేకపోతే పిర్యాదు ఆన్ లైన్ నందు నమోదు చేసి ఫిర్యాదు రాసి ఇవ్వాలని సైబర్ వారియర్స్ కు సూచించారు.సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఏపీకె ఫైల్స్ ను, ఫోన్ కు వచ్చే సందేశాలను అనుసరించవద్దన్నారు. అపరిచితులకు వ్యక్తిగత బ్యాంక్ ఖాతా వివరాలు, గుర్తింపు వివరాలు తెలపవద్దన్నారు. బహుమతులు వచ్చాయని చెబితే డబ్బు చెల్లించవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930 కి పిర్యాదు చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ నందు సైబర్ వారియర్స్ బాధితులకు సహాయసహకారాలు అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం పోరాటం

### -యల్లావుల రాములు ఎంపిక ఈ ప్రాంతానికి దక్కిన గౌరవం



**హుజూర్ నగర్, ఆగస్టు 23 (జనంసాక్షి):**
సిపిఐ పార్టీ సిద్ధాంతాల కోసం, ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం తన పోరాటం కొనసాగుతుందని హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సిపిఐ సీనియర్ నేత యల్లావుల రాములు తెలిపారు. యల్లావుల రాములు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా రెండోసారి ఎన్నిక కావడం ఈ ప్రాంతానికి దక్కిన గౌరవంగా ఆ పార్టీ నాయకులు, ప్రముఖులు వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర నాలుగోవ సిపిఐ మహాసభలో యల్లావుల రాములను రెండోసారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా యల్లావుల రాములును పలువురు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కార్మిక రైతు సమస్యలపై ఆయన నిరంతరం పోరాటం చేశారన్నారు. 1982 నుండి సిపిఐ క్రియాశీలక సభ్యుడిగా, యువజన సమాఖ్య నాయకుడిగా, ప్రజానాట్యమండలిలో మంచి కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మంచి వక్తగా పేరు ప్రఖ్యాతలు గడించారు. హుజూర్ నగర్ పట్టణానికి పదిసార్లకు పైగా సిపిఐ పట్టణ కార్యదర్శిగా పనిచేశారు. ఉప సర్పంచ్ గా, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వివిధ పాత్రలలో ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు.



### సురవరం సుధాకర్ రెడ్డి మరణం

## ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

భువనగిరి, ఆగస్టు 23( జనం సాక్షి)
సిపిఐ అగ్ర నాయకులు సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ పార్లమెంటేరియన్ నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన సురవరం సుధాకరరెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి, భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సుధాకర్ రెడ్డి మరణం పట్ల సీపీఐ కార్యాలయంలో ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జెండాను అవనత%శీ% చేశారు. అనంతరం జిల్లా కార్యాలయం మరియు వినాయక చౌరస్తాలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ నివాళి కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, ఏశాల అశోక్, బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శులు గాదెగాని మాణిక్యం, కల్లేపల్లి మహేందర్, దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు కూరెళ్ల మచ్చగిరి, గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు ఉడుత రాఘవులు, చింతల మల్లేష్, చింతల పెంటయ్య, బద్దం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 1న జరిగే ధర్నాను ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి..

**కనగల్, ఆగస్టు 23 (జనం సాక్షి)**
సెప్టెంబర్ 1న మెడికల్ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాను ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆశ వర్కర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు వేతనాలను పెంచడంతోపాటు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. నిద్రపోతున్న ప్రభుత్వం మీద పోరాటాలు చేయడం తప్పడం లేదని మన హక్కుల కోసం మనమందరం ఐక్యంగా నిలబడి మనకు రావాల్సిన 18 వేలవేతనాలతో పటు ఈఎఫ్, పీఎఫ్ లతోపాటు ఇతర సౌకర్యాలను సాధించుకుందామని తెలిపారు. ప్రతి ఆదివారం సెలవు దినంతో పాటు పండుగలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి మహేశ్వరి సిఐటియు మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, కట్ట స్వర్ణ, హైమావతి, యాదమ్మ, ముత్యాలమ్మ, సుజాత, సైదమ్మ, జీవనజ్యోతి, హేమలత, రాధా, కల్పన, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### హాలియా సీఐ సతీష్ రెడ్డి



**హాలియా ఆగస్టు 23 జనంసాక్షి**
గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా శాంతియుతంగా శాంతి భద్రతల కు భంగం కలగకుండా శాంతి తంగా నిర్వహించుకోవాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు శనివారం నాడు హా లియా పోలీస్ స్టేషన్లో గణేష్ విగ్రహ కమిటీల శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని డీజిల్ వాడకూడదని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతలు కాపాడటానికి పోలీస్ శాఖతో సమన్ కలిగి ఉండాలని ఏమైనా సమస్యలు తలెత్తునచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని. గణేష్ విగ్రహాల ప్రతిష్టపన శోభయాత్రలు మరియు నిమగ్గిన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన సూచనలు పోలీసులు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం ఉద్యమాలకు తీరని లోటు

## సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సురవరంకు ఘన నివాళులు

**సూర్యాపేట (ప్రతినిధి (జనంసాక్షి):** కమ్యూనిస్టు యోధుడు,సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు.సీపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్మభిక్షం భవన్ సీపీఐ కార్యాలయంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, దోరేపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా అనంతరం కాలంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని అన్నారు.ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త అని, ఒక తరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణగా గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి



గడించారన్నారు. 2008 నుండి సీపీఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు.పుదుచ్చేరి, కొల్లాం మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి,చామల అశోక్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్దన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, ఎస్.కె పాషా, బూర సైదులు, దేశ గాని హేమలత, వాడపల్లి వెంకన్న, రెడీమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఛలో ఇందిర పార్క్ ఈనెల 25న ఆర్ కృష్ణయ్య చేపడుతున్న

# సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి లేకుంటే యుద్ధమే

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్

భువనగిరి, ఆగష్టు, 23(జనం సాక్షి) బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలి లేకపోతే యుద్ధమే బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నార ఎమ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు అయితే కూడా ఓర్వలేరా ఇదేనా మీ ప్రజాపాలన బీసీలు రాజకీయంగా 14% దాటలే ఉద్యోగ పరంగా 12% దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర



అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం, శ్రీరామ్, వైష్ణవి, భాస్కర్, శిరీష, ఉమా, మహాలక్ష్మి, రమణ, రమాదేవి, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి : చండూరు సిఐ కె ఆదిరెడ్డి..!

**కనగల్, ఆగస్టు 23 (జనం సాక్షి)** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గ్రామాలలో, పట్టణ, వార్డులలో నెలకొల్పే గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరని చందూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే ఆదిరెడ్డి తెలియజేశారు. శనివారం కనగల్ పోలీస్ స్టేషన్లో శాంతి సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సీఐ ఆదిరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామాలలో గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు డిజె సౌండ్ ను ఉపయోగించరాదని, భక్తి భావంతో కలిగిన పాటలనే గణేష్ వద్ద ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. గణేష్ విగ్రహం ఏర్పాటు చేయడానికి నిర్వాహకులు ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసి పోలీసు వారికి సమాచారం అందించా లన్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు



కలగకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. నిమజ్జనం రోజున డిజె సౌండ్ సిస్టంను పూర్తిగా నిషేధించినట్లు ఈ విషయాన్ని నిర్వాహకులు గమనించి పోలీసు వారికి వారికి సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్సై కే రాజీవ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, శాంతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరం

## నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్

**కొండమల్లేపల్లి ఆగస్టు 23 (జనంసాక్షి):** కమ్యూనిస్టు దిగ్గజం, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) హైదరాబాద్ గచ్చిబౌలి కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అయన మరణించారు. సురవరం సుధాకర్‌రెడ్డి



నిరంతరం పేదల అభ్యున్నతి కోసమే పాటుపడిన నాయకుడు అని నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ అన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం బాధాకరం అన్నారు. సౌమ్యుడు, మృదుస్వభావి, అందరితో కలిసి మెలిసి ఉంటూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సురవరం సుధాకర్ రెడ్డి సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి సీపీఐ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి మంచి గుర్తింపు పొందడం గొప్ప విషయం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నట్లు చెప్పారు. సురవరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సురవరం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఎంఏ సిరాజ్ ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రావణమాస ముగింపు ఉత్సవాలు

**చౌటుప్పల్, ఆగస్టు 23 (జనం సాక్షి):** పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణమాస ముగింపు ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం



మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చనలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు ప్రతిరోజూ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోత్రనామార్చన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిల మురళి, సంధ్యా, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, ఉప్పల కృష్ణ, కుసుమ , మంచి కంటి భాస్కర్ గుప్తా, ప్రమీల , సుర్వినరసింహ గౌడ్, సామిడి రాఘవరెడ్డి, వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, విజయ సతీష్గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి రాజు, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీను, కంశెట్టి వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, పద్మ, కొసనం రామ్ రెడ్డి, , తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**రామన్నపేట, ఆగస్టు 23 (జనంసాక్షి):** కొమ్మాయిగూడెంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.గ్రామంలోని మంచినీటి కొరతను తీర్చాలని, కృష్ణ నీటిపై కొంతవరకు ఆధారపడవలసి వస్తోందని, రెండు బోర్లు వేసి మోటార్లు ఏర్పాటు చేయించి మా ఊరి మంచినీటి కొరతను తీర్చాలని కోరారు. అదేవిధంగా రామన్నపేట నుండి పెద్దకాపర్తి పోయే బ్లాక్ టాప్ రోడ్డు పూర్తిగా గుంతలమయమై రోజుకో ప్రమాదం జరిగి తీవ్ర గాయాల పాలవుతున్నారని , ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా సిఆర్ఆర్ బడ్జెట్ లో మా ఊరికి తగిన ప్రాధాన్యత కల్పించి రామన్నపేట నుండి పెద్దకాపర్తి రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీ సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. వినతి పత్రం ఇచ్చినవారు టి.డి.పి మండల అధికార ప్రతినిధి బత్తుల సత్తయ్య గౌడ్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి రేపాక లింగస్వామి యాదవ్, బాలగోని నరసింహ, బోయపల్లి శ్రీశైలం గౌడ్, వీరమల్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు పనులు కల్పించాలి

## మోడీ విధానాలతో ప్రభుత్వం రంగం దివాళా - టీయూసీఐ



**కారేపల్లి,అగష్టు23(జనసాక్షి):**
మాధారండోలమైట్ మైన్స్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలుగా పనులు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని వారికి పనులుకల్పించాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లి మండలం మాధారంలోని డోలమైట్ మైన్స్ కార్యాలయంలో సీవిల్ ఇంజనీర్ ప్రవీణ్ ను కలిసి వినతిపత్రం అందేశారు. ఈసందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ డోలమైట్‌లో కాంట్రాక్ట్ కార్మికులుగా 30 ఏండ్లుగా పని చేస్తున్నారని వారికి పనులు కల్పించక పోవటంతో జీవనాధారం కోల్పతున్నారన్నారు. మైన్స్‌లో రైల్వే పనులు టెండర్ వేసిన టెండర్‌దారుడు వర్క్ అర్డర్ తీసుకోక పోవటంతో మైన్స్ యాజమాన్యం పనులు నిర్వస్తుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 26 రోజుల పని దినాలు కల్పించాల్సి ఉండగా కేవలం 11 రోజులు పనులు కల్పిస్తుందన్నారు. రిటెండర్ పిలవాల్సిన యాజమాన్యం దానికి చర్యలు తీసుకోవటం లేదన్నారు. వందలాది మందికి ఉపాధి కల్పించిన మాదారం స్టీల్ ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు కట్టపెట్టటానికి నష్టాలబూచి చూపుతున్నారన్నారు. ప్రయివేటీకరణతో కార్మికులకు ఉపాధీ కరువవుతుందని దీనిపై ఐక్య పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాదారం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ ఖైరుద్దీన్, బాదావత్ వీరు, రవికుమార్, ఇబ్రహీం, హుస్సేన్, ఈరన్న, లక్ష్మినారాయణ, కళావతి, ప్రసాద్, షేక్ మీరా, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# నేడే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### ఆరు దశాబ్దాల విద్యార్థులు ఒకే చోట గెట్ టుగెదర్

### 1970-2025 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దేవరకొండ, ఆగష్టు 23 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 1969 నుండి స్థాపించి నేటికీ ఆరు దశాబ్దాల కళాశాల చరిత్రలో కనీ,విని ఎరుగని రీతిలో 1970–2025 వరకు అన్ని బ్యాచులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహిస్తున్నారు. కళాశాల స్థాపించినాటి నుండి నేటి వరకు ఈ కళాశాలలో చదివి ఎన్నో అత్యున్నతమైన హోదాలలో పనిచేస్తూ నేడు జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళానికి కళాశాలలో చదివిన ప్రతి ఒక్క విద్యార్థి హాజరై విజయ వంతం చేయాలని పూర్వ విద్యార్థుల హడక్ కమిటీ తెలిపారు. ఈ చిరస్మనీయ కార్యక్రమానికి మీ హాజరుతో స్వాగతం పలికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్, ఆర్ లాలూ నాయక్, అహ్మద్ పాషా, పూర్వ విద్యార్థుల అడ్హక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆదివాసులపై ఆపరేషన్ కగార్ హత్యాకాండన ఆపాలి

### కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ వరంగల్ పట్టణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి బట్టు రామచంద్రయ్య పిలుపు

**భువనగిరి,అగస్టు 23 (జనంసాక్షి)**
ఆదివాసీలపై ఆపరేషన్ కగారు హత్యకాండను ఆపివేయాలని, కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ రేపు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు.

భువనగిరి పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడిందని ఆవేదన వెలిబుచ్చారు. తర తరాలుగా దట్టమైన అడవులు, కొండలతో, జంతువులతో గడిపిన ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ, వారసత్వం ధ్వంసం చేయబడుతుందని అన్నారు. సామ్రాజ్యవాదం ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని ఆదివాసులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసుల జీవించే హక్కు నిరంతరాయంగా వేటాడబడుతున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్నటువంటి జీవించే హక్కు కూడా ఆపరేషన్ కగార్ పేరుతో పూర్తిగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం తన అనుయాయులైన అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు అడవి సంపదను దోచి పెట్టడానికి ఈ ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు వరంగల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రామచంద్రయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ్మ, దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, అశోక్, నాగమణి, మైసయ్య, వెంకటేశ్, ఎల్లయ్య, యాదగిరి, లీల, బాల్ నరసింహ, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి : సీఐ రాజు



**చింతపల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి)**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహిం చుకోవాలని గణేష్ మండపాల ఏర్పాటు నిర్వాహకులు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని నాంపల్లి సీఐ రాజు సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని 34 గ్రామపంచాయతీలలో గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకొని పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలి.మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాక్యలు ఎవరు చేసినా, సోషల్ మీడియాలో పుకార్లు సృష్టించినా, అసత్య ప్రచార సందేశాలు పంపిన సోషల్ మీడియా పై ప్రత్యేకంగా నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించమని హెచ్చరించారు..భక్తిశ్రద్ధలతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హిందూ ముస్లిం భాయి భాయి అన్నట్టు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గణేష్ మండపాలలో తొమ్మిది రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం సంబంధిత శాఖ ద్వారా అనుమతులు తీసుకుని విద్యుత్ అధికారుల సూచనలు పాటిస్తూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద శబ్ద కాలుష్యం లేకుండా ఉండే విధంగా కేవలం స్పీకర్లను వాడాలని, లౌడ్ స్పీకర్లను, డీజేలను ఎట్టి ఉపయోగించకూడదన్నారు. పరిస్థితులలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. అన్ని విధాలుగా సమన్వయం చేస్తూ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాల రామ్మూర్తి, సోమరాజు సాయి కుమార్, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవకులు ఆర్యవైశ్యులు

**సూర్యాపేట (ప్రతినిధి(జనంసాక్షి):**
పది మందికి సహాయపడే సమాజ సేవకులు ఆర్యవైశ్యులని జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, శ్రీ వాసవి సేవాసమితి సలహాదారులు బండారు రాజా అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు,కుడకుడ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు మహంకాళి ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహంకాళి ప్రణీత్ వ్యాపార రంగంలో రాణిస్తూనే ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించారని కొనియాడారు.అమ్మవారి ఆశీస్సులతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, తాటికొండ వెంకన్న, శ్రీరాములు, బండారు రాము తదితరులున్నారు.

## జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీలు



వాహనదారులు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని దేవరకొండ ఏఎస్పి పి.మౌనిక ఆదేశానుసారం, సిఐ పి.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కోదాద జడ్చర్ల జాతీయ రహదారిపై పోలీసులు నిత్యం తనిఖీలు చేస్తున్నారు. పలు వాహనాలు తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు ఈ-చాలన రూపంలో జరిమానా విధిస్తున్నారు. కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, హెల్మెట్ ధరించడంతో పాటు వాహనాల ధ్రువీకరణ పత్రాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.మైనర్లకు వాహనం ఇవ్వడం నేరమని తల్లిదండ్రులు గ్రహించాలని,మైనర్లు వాహనం నడిపి ప్రమాదాలు జరిగితే వారితో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యులేనని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు.

జనంసాక్షి @ దేవరకొండ

# యూరియా కష్టాలు తీరేది ఎన్నడో



## ఇక్కట్లు పడుతున్న రైతన్నలు

## రైతన్న బారులు పోయి, చెప్పులు బారులు మొదలాయే

**మునుగోడు ఆగస్టు 23 (జనంసాక్షి):** యూరియా కోసం రైతులు పడిగాపులు కాసుకుంటూ క్యూ లైన్ లో నిలబడి సొమ్మసిల్లి పోతున్నారని,మునుగోడు మండల కేంద్రంలోనున్న పిఎసిఎస్ సెంటర్లో కూడా దొరకని యూరియా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలను విడమరిచి చోద్యం చూస్తున్నట్లుగా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,గత ప్రభుత్వమే ముద్దుగుండేనని,ఏరీ కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను రైతన్నలను,నట్టేట మంచుతున్నారని యూరియా కోసం పడిగాపులు కాసుకుంటూ, రెండు బస్తాల కోసం నిలబడితే అధికారులు సైతం పట్టించు కోకుండా మమ్మల్ని ఏం చేయమంటారని రైతులను విసుక్కుంటూ సమాధానమివ్వకుండా పక్కకు తప్పుకుంటు న్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## న్యాయమూర్తులు రాధాకృష్ణ చౌహాన్, మారుతీ ప్రసాద్, ఆయేషా సరీనా





**హుజూర్ నగర్ , ఆగస్టు 23 (జనంసాక్షి):** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ అన్నారు. శనివారం స్థానిక ప్రియదర్శని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించటం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరం నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు విధించబడతాయన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012 వ సంవత్సరం నుండి ఆది అమలులోకి వచ్చిందన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగార శిక్ష, ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. బాలికలు మోసగాళ్ల మోసపూరిత మాటలకు, భౌతిక వ్యామోహాలకు లోను కాకుండా సంయమనం పాటిస్తూ భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆయా కార్యక్రమాలలో ఆయా పాఠశాలల అధిపతులు పశ్య శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, షేక్ సైదా హుస్సేన్, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్య సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం





చౌటుప్పల్ ఆగస్టు 23 (జనం సాక్షి) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు రోడ్డులోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు ఉత్సవాలను మహిళా భక్తులతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు దేవస్థానం అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ భక్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ.. శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని నెల రోజులు దేవాలయంలో ప్రతినిత్యం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి శుక్రవారం కుంకుమార్చన, మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించామని తెలిపారు . అనంతరం చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, ఉప్పల కృష్ణ – కుసుమ దంపతులు, మంచి కంటి భాస్కర్ గుప్త – ప్రమీల, దంపతులు, సుర్వి నరసింహ గౌడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి రాజు నాంపల్లి శ్రీనివాస్ దాచేపల్లి శ్రీను, కంశెట్టి వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ పద్మ దంపతులు, కొసనం రాంరెడ్డి అనురాధ దంపతులు, బుడిగ బాలకృష్ణ , గుజ్జుల రవీందర్ రెడ్డి, వి ఎల్ కె శ్రీనివాస్ గుప్తా, సింగర్ కొండ శ్రీనివాస్, సముద్రాల వాణి, ఉప్పల కేదార్నాథ్, వీరమల్ల సూర్యనారాయణ, దాడి పద్మ, కీర్తన, పోలోజు జ్యోతి, నిమ్మల ఆండాలు, కాసుల కౌసల్య, వర్కాల మంజుల, పబ్బు మౌనిక, రాజపేట శ్రీలత, బొడ్డు నిర్మల, అరుణ భూపాల్ చారి, మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు స్వాతి దంపతుల కూతురు రంగు సాయిప్రీతి పుట్టినరోజు సందర్భంగా కుడకుడలోని అన్నపూర్ణ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. అన్నదానం చేయడం మూలంగా అన్నపూర్ణ దేవి, అయ్యప్ప స్వామి అనుగ్రహం లభిస్తుందని అన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజున సేవా కార్యక్రమాలు నిర్వహించి నిరాశ్రయులను చేరదీసి సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మొరిశెట్టి సత్యనారాయణ, రాఘవ శెట్టి, భీముడు,భరత్ నాయక్, హర్ష,సతీష్, ఆశ్రమ నిర్వాహకులు వనజ, సాయి అక్షయ,సింగు జీవన్,వినాయక, శశికుమార్, భద్రాచలం, యానాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకం

## ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనాల వేగ నియంత్రణకుస్పీడ్ బ్రేకర్లు ఎంతో కీలకమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే 60 ఫీట్ రోడ్డులో ప్రమాదాల నివారణకు కొరకు 6 ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ 60 ఫీట్ రోడ్డులో ఎక్కువగా కళాశాలలు స్కూల్స్ ఉన్నాయని అన్నారు. ఈ రహదారిపై ప్రమాదాలను నియంత్రించేందుకు, సురక్షిత ప్రయాణ భరోసాను కల్పించేందుకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రహదారి భద్రత నియమాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అతివేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురై, ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్న వాస్తవాన్ని ప్రతి వాహనదారుడు గుర్తించాలని అన్నారు. వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ పద్మ దంపతులు, కొసనం రాంరెడ్డి అనురాధ దంపతులు, బుడిగ బాలకృష్ణ , గుజ్జుల రవీందర్ రెడ్డి, వి ఎల్ కె శ్రీనివాస్ గుప్తా, సింగర్ కొండ శ్రీనివాస్, సముద్రాల వాణి, ఉప్పల కేదార్నాథ్, వీరమల్ల సూర్యనారాయణ, దాడి పద్మ, కీర్తన, పోలోజు జ్యోతి, నిమ్మల ఆండాలు, కాసుల కౌసల్య, వర్కాల మంజుల, పబ్బు మౌనిక, రాజపేట శ్రీలత, బొడ్డు నిర్మల, అరుణ భూపాల్ చారి, మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని

## తహసిల్దార్ కు వినతి పత్రం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా భోజన విరామ సమయంలో తహసిల్దార్ నరేందర్ కు వినతి పత్రం సమర్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో తపస్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొమిరె సైదులు, బద్దెల అంజయ్య, బొమ్ము రవి, మందడి శ్రీకాంత్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.